క్లుప్తంగా

చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ ఆసియామారూఫ్

ఆత్మకూరు: పట్టణంలోని కొత్తబస్టాండ్ ఎదుట చలివేంద్రాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆసియా మారూఫ్, వార్డు కౌన్సిలర్ విజయ్‌చౌదరి మంగళవారం ప్రారంభించారు. వారు మాట్లాడుతూ వేసవిని దృష్టిలో ఉంచుకుని పట్టణ ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేశామన్నారు. తండ్రి పాండు రంగ చౌదరి అడుగు జాడల్లో నడుస్తూ తనయుడు వార్డు కౌన్సిలర్ విజయచౌదరి సేవా కార్యక్రమాలు చేయడం అభినందించదగ్గ విషయం అన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు సయ్యద్‌మీర్, కో ఆప్షన్ సభ్యుడు రషీద్, పార్వతి, దరగమ్మ, పర్వీన్ తదితరులు పాల్గొన్నారు.

గడ్డివామికి నిప్పు



మంటలను ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

కొత్తపల్లి: గుర్తుతెలియని దుండగులు నిప్పుపెట్టడంతో గడ్డివామి దగ్ధమైన ఘటన మంగళవారం మండల కేంద్రంలో చోటుచేసుకుంది. కొత్తపల్లి గ్రామాని చెందిన గనమల స్వామన్న ఓ రైతు నుంచి 5 ఎకరాల గడ్డిని కొని వామిగా వేసుకొని నిల్వచేసుకున్నాడు. మంగళవారం సాయంత్రం గుర్తుతెలియని వ్యక్తులు దానికి నిప్పుపెట్టారు. దీంతో పెద్దగా మంటలు చెలరేగాయి. గమనించిన గ్రామస్తులు మంటలను ఆర్పే ప్రయత్నం చేశారు. వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. కాగా అప్పటికే గడ్డివామి పూర్తిగా కాలిపోయింది. సుమారు రూ.50 వేలు నష్టం వాటిల్లిందని బాధితుడు వాపోయాడు. బాధితుడిని ప్రభుత్వం ఆదుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

నిర్ణీత కొలతల్లో పని చేయాలి



ఉపాధి కూలీలకు సూచనలు ఇస్తున్న ఏపీఓ గౌరీబాయి

జూపాడుబంగ్లా: నిర్ణీతకొలతల్లో ఉపాధి పనులు చేసి గిట్టుబాటు కూలి పొందాలని ఏపీఓ గౌరీబాయి తెలిపారు. బుధవారం ఆమె రామసముద్రం గ్రామంలో ఉపాధిహామీ పనులను పరిశీలించారు. ఆమె కూలీలతో మాట్లాడుతూ ఎండల తీవ్రత అధికంగా ఉన్నందున ఉపాధికూలీలు ఉదయం ఆరుగంటల్లోగా పనులు ప్రారంభించి పది గంటల్లోగా ముగించుకొని ఇళ్లు చేరుకోవాలని సూచించారు. అలా వీలుకాని ఎడల ఉదయం, సాయంత్రం వేళల్లో రెండు పూటలా పనులు చేసుకోవచ్చునని తెలిపారు. ప్రభుత్వం ఉపాధికూలీ మొత్తాన్ని పెంచటంతోపాటు వేసవి అలవెన్సులు మంజూరు చేసే అవకాశం ఉందన్నారు.

కుమారస్వామికి విశేషపూజలు



పూజలు నిర్వహిస్తున్న ఈఓ,అర్చకులు

శ్రీశైలంటెంపుల్: శ్రీశైల శ్రీభ్రమరాంబామల్లికార్జునస్వామివార్ల ఆలయ ప్రాంగణంలోని కుమారస్వామి ఉపాలయంలో మంగళవారం ఈఓఎస్‌లవన్న, అర్చకులు విశేషక్రతువులను నిర్వహించారు. కుమారస్వామికి అభిషేకము, సుబ్రహ్మణ్య, అష్టోత్తరము చేసిన అనంతరం స్తోత్రపారాయణాలు చేశారు. సుబ్రహ్మణ్య స్వామి అభిషేకంలో స్వామివారికి పంచామృతాలు, వివిధ పండ్ల రసాలతో అభిషేక కార్యక్రమం నిర్వహించారు.

గర్భిణుల ఆకలి తీర్చడం పుణ్యకార్యం



గర్భిణులకు అన్నం వడ్డిస్తున్న మున్సిపల్ కమిషనర్ కిషోర్, డాక్టర్ ఏ. ఎస్ రాయుడు

నందికొట్కూరు: వైద్య పరీక్షల కోసం వచ్చే గర్భిణుల ఆకలి తీర్చడం పుణ్యకార్యమని మున్సిపల్ కమిషనర్ కిషోర్, డాక్టర్ ఏఎస్ రాయుడు అన్నారు. మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో పరీక్ష కోసం వచ్చిన గర్భిణులకు అన్నం వడ్డించారు. వారు మాట్లాడుతూ అన్నదానం చేసే వారికి ఎంతో పుణ్యం వస్తుందన్నారు. ప్రతి నెల 9వ తేదీన వైద్య పరీక్షల కోసం వచ్చే గర్భిణులకు బలమైన ఆహారం అందించడం అభినదనీయమన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది సత్యనారాయణ, భువనేశ్వరి, జవ్వాజి సుంకన్నగౌడు సేవా సమితి అధ్యక్షుడు శ్రీకాంత్‌గౌడు తదితరులు పాల్గొన్నారు.

కాడెద్దులకు తగ్గిన డిమాండ్

- తర్తూరు జాతరలో తగ్గిన ఎద్దుల క్రయవిక్రయాలు
- తక్కువ సంఖ్యలో వచ్చిన వృషభాలు
- అధిక ధర పలుకుతున్న ఖైనం



అరకొరగా తర్తూరు జాతరకు వచ్చిన ఎద్దులు

జూపాడుబంగ్లా: పదేళ్ల క్రితం వరకు రైతు జాతరగా పేరొందిన తర్తూరులోని అయ్యవారితోట ఎద్దులతో నిండిపోయేది. పశువుల క్రయవిక్రయాలతో తిరునాల సందడిగా ఉండేది. కాలానికనుగుణంగా ఆధునిక వ్యవసాయ పద్ధతులు అవలంబించడం, సేద్యానికి యంత్రాల వినియోగం పెరగడంతో కాడెద్దులకు డిమాండ్ తగ్గింది. దీనికితోడు నేటి యువత పశుపోషణపై ఆసక్తి చూపకపోవడంతో వ్యవసాయంలో పశువుల వినియోగం తగ్గింది. ప్రస్తుతం తర్తూరులోని అయ్యవారితోటలో సగానికి కూడా వృషభాలు రావడం లేదు. జాతరకు ఈ ఏడాది కేవలం 300 నుంచి 400జతల ఎద్దులు మాత్రమే విక్రయానికి వచ్చాయని రైతులు చెబుతున్నారు.

తగ్గుతున్న పశపోషకులు

ఎద్దులతో పాపునం పాసి, విత్తనం వేసి, పైసాలు కొట్టాలంటే ఎకరాకు కనీసం రూ.6వేలు ఖర్చు అవుతుంది. అదే ట్రాక్టర్‌తో అయితే కేవలం రూ.3వేలలోపు విత్తనం వేయటం పూర్తవుతుందని రైతులు పేర్కొంటున్నారు. ఎద్దులతో సేద్యం చేయించుకోవటం వల్ల అధిక వ్యయం అవుతుండటంతో పాటు అధిక సమయం పడుతండటంతో రైతులు ట్రాక్టర్లతో సేద్యం చేయించుకోవటానికి అధికంగా మొగ్గుచూపుతున్నారు. దీంతో ఎద్దులకు డిమాండ్ తగ్గుతుండటంతో వాటి పోషకులు క్రమేణా తగ్గిపోతున్నారు.

పోషణ భారమై ఎద్దుల విక్రయాలు

జత ఎద్దులను పోషించాలంటే నెలకు కనీసం రూ.20వేలు ఖర్చు అవుతుందని రైతులు చెబుతున్నారు. జత ఎద్దులకు ఏడాదంతా కనీసం రెండు ఎకరాల పశుగ్రాసం అవసరం అవుతుంది. వరిపంటసాగు తగ్గిపోవటంతో ఎకరా పశుగ్రాసం రూ.14వేలు వెచ్చించాల్సి వస్తుంది. అలాగే పాలీష్ తవుడు, గానుగచెక్క, దాణకు నెలకు రూ.8వేలు వెచ్చించాల్సి ఉంటుందని ఎద్దుల పోషకులు తెలిపారు. ఏడాదంతా చూసుకుంటే పశువులపై వచ్చే ఆదాయం చాలా తక్కువగా ఉంటోంది. దీనికితోడు వేకువజామున లేచి వాటికి సపర్యలు చేయటంతోపాటు మూడు పూటల పశుగ్రాసం, తాగునీరు ఏర్పాటు, ఆరోగ్యస్థితిగతులు చూసుకోవటానికి ఇంటివద్ద తప్పనిసరిగా ఓ వ్యక్తి ఉండాల్సి ఉంటుంది.

ఎద్దుల జత రూ.80 వేల పైమాటే..

జాతరలో జత ఎద్దులు రూ. 80 వేల నుంచి రూ.1,20,000లు పలుకుతున్నాయి. కనీసం రూ.1.50లక్షలు అయితే మంచి ఎద్దులు వస్తున్నాయని రూ.లక్షలోపు అయితే చిన్నసైజు ఎద్దులు వస్తున్నాయని రైతులు చెబుతున్నారు. రేట్లు గిట్టుబాటు అయితే రెండు రోజుల్లో ఎద్దులను విక్రయిస్తామని లేని ఎడల ఎండల తీవ్రత అధికంగా ఉన్నందున వృషభాలను తోలుకొని ఇళ్లకు వెళ్తామని ఎద్దుల యజమానులు పేర్కొంటున్నారు. జాతరకు వచ్చిన ఎద్దుల్లో ఇప్పటికే 70శాతం మేర ఎద్దులు క్రయ, విక్రయాలు జరగగా కొంత మంది రైతులు రేట్లు గిట్టుబాటుకాక ఇళ్లకు వెళ్లిపోయారు. మిగిలిన రైతులు రెండు రోజుల్లో ఇళ్లకు వెళ్లిపోతామంటున్నారు.

ఎద్దుల పోషణ కష్టమైంది



నా రెండు జతల ఎద్దులను తీసుకొని తర్తూరుకు వచ్చాను. ఇప్పటికి ఓ జత ఎద్దులను రూ.1.40లక్షలకు అమ్మాను. మరో జత ఎద్దులున్నాయి. రేటు గిట్టుబాటు కావడం లేదు. రేటు గిట్టుబాటైతే అమ్ముతాను లేకపోతే ఇంటికి తీసుకెళ్తాను. రెండు జతలు అమ్మి చిన్నసైజు ఎద్దులను తీసుకోవాలనుకొంటున్నాను.

– మోహన్‌దాసు, రైతు, ఇస్కాల

సొంతసేద్యానికి మాత్రమే ఎద్దులు ఉపయోగం



నాకు సొంతంగా ఏడు ఎకరాల పొలం ఉంది. కౌలుకు 3 ఎకరాలు తీసుకొని పది ఎకరాల్లో పంటలు సాగుచేస్తున్నాను. సేద్యానికి ఏటా రూ.లక్షకు పైన్నే ఖర్చు అవుతుందని ఎద్దులు కొన్నాను. సొంతసేద్యానికి మాత్రమే ఎద్దులు ఉపయోగపడుతున్నాయి. ఇప్పుడు అందరూ ట్రాక్టర్‌తో సేద్యానికే ఇష్టపడ్తుండటంతో ఎద్దులను సేద్యానికి పిలవడం లేదు. పోషణ భారంగా మారడంతో నా పెద్ద ఎద్దులను అమ్మి చిన్న గిత్తలను తీసుకుందామని జాతరకు వచ్చాను. రేట్లు గిట్టుబాటు కాలేదు. రెండు రోజులు చూసి ఇంటికివెళ్తాను.

–సుదర్శన్, రైతు, దామగట్ల

రంజాన్ మాసం పవిత్రమైనది



మసీదులో ప్రార్థన చేస్తున్న చైర్మన్ సుధాకర్‌రెడ్డి

నందికొట్కూరు: రంజాన్ మాసం ఎంతో పవిత్రమైనదని మున్సిపల్ చైర్మన్ సుధాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని మదీనా మసీదులో ముస్లింల ఉపవాస ప్రార్థనలో మున్సిపల్ చైర్మన్ సుధాకర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ అల్లా అందరి ఆయురారోగ్యాలను కాపాడాలని ప్రార్థించినట్లు తెలిపారు. రైతులకు మంచిగా పంటలు పండే విధంగా దీవించాలన్నారు. అనంతరం ఇఫ్తార్ విందుకు హాజరయ్యారు. కార్యక్రమంలో ఉస్మాన్‌బేగ్, విజయభాస్కర్, ఉపేంద్రారెడ్డి, అబ్దుల్ రహిమాన్, మాలిక్‌బాషా, రహంతుల్లా పాల్గొన్నారు.

మహాసభలను జయప్రదం చేయండి

నందికొట్కూరు: ఐఎఫ్‌టీయూ ఏడో మహాసభలను కార్మికులు జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు మజీద్‌మియ్య పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో మహాసభల పోస్టర్లను విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ ఈ నెల 16, 17, 18 తేదీల్లో తిరుపతి నగరంలో భారత మహాసభలను విజయవంతం చేయాలన్నారు. లాజరస్, మౌలాలి, మాలిక్, చూర్‌బీ తదితరులు పాల్గొన్నారు.

బడుగు, బలహీన వర్గాలకు పెద్దపీట



మంత్రి ఉషశ్రీ దంపతులకు జ్ఞాపిక అందజేస్తున్న ఈఓ ఎస్ లవన్న

శ్రీశైలంటెంపుల్: రాష్ట్రంలోని బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాడుపడింది, రాజకీయంగా వారికి పెద్ద పీటవేస్తూ పదవులు ఇచ్చిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనని రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీ చరణ్ తెలిపారు. మంగళవారం శ్రీశైలం చేరుకుని కుంభోత్సవాన్ని పురస్కరించుకుని అమ్మవారి నిజరూప దర్శనం చేసుకున్నారు. ఆలయం వద్దకు విచ్చేసిన మంత్రికి దేవస్థానం ఈఓ ఎస్ లవన్న, ఆలయాధికారులు, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం మంత్రి కుటుంబసమేతంగా అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆశీర్వచన మండపంలో మంత్రికి వేదపండితులు వేదమంత్రాలు పలుకగా, అర్చకులు తీర్థప్రసాదాలు అందించారు. దేవస్థానం ఈఓ ఎస్ లవన్న స్వామివార్ల శేషవస్త్రాన్ని, లడ్డూప్రసాదాలను, జ్ఞాపికను అందించి సత్కరించారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ మహాత్మాజ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా శ్రీశైలం వచ్చి అమ్మవారిని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. మంత్రిగా బాధ్యతలు చేపట్టి ఏడాది కాలం పూర్తవడంతో స్వామిఅమ్మవార్ల దర్శనానికి వచ్చినట్లు తెలిపారు. సీఎం జగన్‌కు స్వామిఅమ్మవార్ల ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని రాష్ట్రాన్ని సుభిక్షంగా ఉంచాలని స్వామి అమ్మవార్లను కోరుకున్నట్లు వెల్లడించారు.

చేతిపంపులకు మరమ్మతులు చేపట్టాలి



ప్రాతకోట ఎస్సీకాలనీలో పర్యటిస్తున్న ఎంపీడీఓ వెంకటరమణ

పగిడ్యాల: మండలంలో నిరుపయోగంగా ఉన్న చేతి పంపులను తక్షణమే మరమ్మతులు చేయించేందుకు చర్యలు తీసుకోవాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శివకుమార్‌ను ఎంపీడీఓ వెంకటరమణ ఆదేశించారు. మంగళవారం మండల పరిధిలోని తూర్పు ప్రాతకోట ఎస్సీ కాలనీవాసుల ఫిర్యాదు మేరకు నిరుపయోగంగా మారిన చేతి పంపు బోరును అధికారుల బృందం పరిశీలించింది. గ్రామ సర్పంచ్ శేషమ్మ, పంచాయతీ కార్యదర్శి ఇషాంబాషా, ఈఓఆర్డీ పుల్లయ్య, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శివకుమార్‌లు కాలనీవాసులతో మాట్లాడి సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. బోర్ల మరమ్మతులకు సామగ్రి కార్యాలయంలో అందుబాటులో ఉందని, మెకానిక్‌ను ఏర్పాటు చేసుకుని యాక్టివ్‌లో ఉన్న బోర్లన్నిటిని రిపేరీ చేయించి నీటి సమస్యకు పరిష్కారం చూపాలని పంచాయతీ అధికారులకు ఎంపీడీఓ ఆదేశాలు ఇచ్చారు.

వేతనాలు చెల్లించాలి

ఆత్మకూరు: పట్టణంలోని పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు చెల్లించాలని సీఐటీయూ నాయకులు రామ్‌నాయక్, మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నాయకులు రాజు డిమాండ్ చేశారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద మంగళవారం ధర్నా నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఈస్టర్‌పండుగ ఉన్నప్పటికి కార్మికులకు జీతాలు చెల్లించలేదని, రంజాన్ కూడ దగ్గరలో ఉన్నందున వీరికి వేతనాలు చెల్లించాలని కోరారు. అనంతరం శానిటేషన్ అధికారి జీవన్‌కుమార్‌కు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో సీఐటీయూ, మున్సిపల్ కార్మికులు రామన్న, రాజేంద్ర, లింగస్వామి, సుశీల తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు భద్రత కల్పించాలి

నంద్యాల(అర్బన్): నూతన చట్టాలను తెచ్చి మహిళలకు భద్రత కల్పించాలని ఏపీ మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గా భవానీ కోరారు. స్థానిక నిశాంతి భవన్‌లో ఏర్పాటు చేసిన సమాఖ్య జిల్లా విస్తృతస్థాయి సమావేశంలో ఆమె మాట్లాడారు. రామాంజనేయులు, రంగనాయుడు, బాబాఫక్రుద్దీన్, సుంకయ్య, సోమన్న తదితరులు పాల్గొన్నారు.

పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు

- ఎమ్మెల్యే తొగురు ఆర్థర్
- నందికొట్కూరు, మిడుతూరులో 'జగనన్నే మా భవిష్యత్తు'
- ఇంటింటికీ తిరిగి ప్రజాభిప్రాయాల సేకరణ



బైపాస్ రోడ్డులో ఓ ఇంటి వద్ద అభిప్రాయాలు నమోదు చేస్తున్న ఎమ్మెల్యే ఆర్థర్

నందికొట్కూరు: పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తమదేనని ఎమ్మెల్యే తొగురు ఆర్థర్ అన్నారు. మంగళవారం పట్టణంలోని బైపాస్ రోడ్డులో నిర్వహించిన జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఇంటింటికీ తిరుగుతూ నాలుగేళ్ల కాలంలో వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మంచి పథకాలను ప్రజలకు వివరించడమే కాకుండా, పథకాలపై వారి అభిప్రాయలను తెలుసుకొని ప్రశ్నావళి బుక్‌లెట్‌లో పొందుపరిచారు. ఆయన మాట్లాడుతూ..ఎల్లో మీడియా తప్పుడు కథనాలు ప్రజలు గమనించాలన్నారు. గత ప్రభుత్వానికి, ఈ ప్రభుత్వానికి ఉన్న తేడాను ప్రజలకు వివరిస్తామని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రబ్బాని, సింగిల్ విండో చైర్మన్లు హుసేనయ్య, హరిసర్వోత్తమరెడ్డి, కౌన్సిలర్లు సుమలత, జాకీర్ హుసేన్, వైఎస్సార్‌సీపీ నాయకులు డాక్టర్ వనజ, వెంకటరెడ్డి, విక్టర్, ఆర్ట్ శ్రీను, గోవర్ధన్‌రెడ్డి, భాస్కరరెడ్డి, వెంకటేష్, ప్రవీణ్, శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు. అలాగే దామగట్ల గ్రామంలో సర్పంచ్ మాధవరం సుశీలమ్మ ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహించారు.

ఇంటింటికీ సంక్షేమ లబ్ధి

మిడుతూరు: ప్రభుత్వ సంక్షేమ పథకాలతో ప్రతి ఇంటికి లబ్ధి చేకూరుతుందని ఎమ్మెల్యే తొగురు ఆర్థర్ అన్నారు. మంగళవారం మండలపరిధిలోని మాసపేట గ్రామ సచివాలయ పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం, జగనన్నే మన భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. ముందుగా గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యే మహాత్మాజ్యోతిరావు పూలే, డాక్టర్ బీఆర్ అంబెడ్కర్‌ల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాసపేట గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ పథకాలపై అవగాహన కల్పించారు. అందుకు సంబంధించిన బుక్‌లెట్‌ను 212 కుటుంబాలకు అందజేశారు. జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో లబ్ధిదారులను పలు ప్రశ్నలు అడుగుతూ ఇంటికి స్టిక్కర్‌ను అతికించారు. కార్యక్రమంలో సర్పంచ్ షంషూన్ బీ, ఎంపీటీసీ జయమ్మ, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధానకార్యదర్శి వంగురు జనార్దన్‌రెడ్డి, కమతం వీరారెడ్డి, కమతం మహేశ్వరరెడ్డి, తిమ్మారెడ్డి, గోపు చంద్రశేఖర్‌రెడ్డి, నాగటూరు సుధాకర్‌రెడ్డి, అన్వర్‌బాషా, రత్నపాల్, ఆనందరావు, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.



మాసపేటలో ఓ ఇంటికి స్టిక్కర్ అతికిస్తున్న ఎమ్మెల్యే తొగురు ఆర్థర్

ముచ్చుమర్రిలో 'జగనన్నే మా భవిష్యత్'

పగిడ్యాల: మండలంలోని పాత, కొత్త ముచ్చుమర్రి గ్రామాల్లో మంగళవారం జగనన్నే మా భవిష్యత్.. జగనన్నే మా నమ్మకం కార్యక్రమాన్ని ఎంపీపీ మండ్ల మల్లేశ్వరి పార్టీ శ్రేణులతో కలిసి ప్రారంభించారు. ఇంటింటికి తిరిగి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ ఇంటి యజమానుల అనుమతితో జగనన్న మా భవిష్యత్ స్టిక్కర్‌ను అతికించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్‌లు పెద్ద ఆంజనేయులు, కాటం రాధమ్మ, ఎంపీటీసీ కళావతి, సచివాలయ కన్వీనర్లు నాగేశ్వారెడ్డి, రాంబాబు, తులసి తదితరులు పాల్గొన్నారు.

జోరుగా మా నమ్మకం నువ్వే జగన్

పాములపాడు: మండలంలోని పలు గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని జోరుగా సాగిస్తున్నారు. మంగళవారం పాములపాడులో సొసైటీ చైర్మన్ చౌడయ్య, కో ఆప్షన్ మెంబర్ ముర్తుజావలి, వైఎస్సార్‌సీపీ నాయకులు రాములమ్మ, తుమ్మలూరులో సర్పంచు వరప్రసాద్, వెంకటేశ్వరరెడ్డి, మిట్టకందాలలో రఘురామిరెడ్డి, మల్లికార్జున యాదవ్, భీమశేఖర్, బానకచెర్లలో ఉప సర్పంచు నరసింహులు, ఓబుల్‌రెడ్డి, స్వామినాథం కార్యక్రమాన్ని చేపట్టారు.

భవిష్యత్తు తరాలకు వైఎస్ జగనే భరోసా

వెలుగోడు: భవిష్యత్తు తరాలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి భరోసాగా నిలబడనున్నారని సర్పంచ్ వేల్పుల జయపాల్ అన్నారు. వెలుగోడు పట్టణంలో మంగళవారం జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. అలాగే మండలంలోని ఆయా గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు, గృహసారథులు జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహించారు.

ఆత్మకూరులో..

ఆత్మకూరు: పట్టణంలోని 17 వ వార్డులో మంగళవారం జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహించారు. షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ అంజాద్ అలీ, కౌన్సిలర్ ప్రకాష్‌బాబు ఇంటింటికీ తిరిగి సంక్షేమ పథకాలు వివరిస్తూ స్టిక్కర్లు అతికించారు. కార్యక్రమంలో రాజగోపాల్, మోతుల్లా, తిమోతి, ఆంజనేయులు పాల్గొన్నారు. పట్టణంలోని 3వ వార్డులో కౌన్సిలర్ మీర్ ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షుడు కార్యక్రమాన్ని చేపట్టారు.

పూలే ఆశయాలు కొనసాగిద్దాం

ఘనంగా జ్యోతిరావుపూలే జయంతి

నందికొట్కూరు: భారత ప్రథమ సామాజికతత్వవేత్త జ్యోతిరావుపూలే అని, ఆయన ఆశయాలను కొనసాగిద్దామని ఎమ్మెల్యే తొగురు ఆర్థర్ అన్నారు. మంగళవారం మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా పట్టణంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉర్దూ అకాడమి రాష్ట్ర డైరెక్టర్ అబ్దుల్ షకూర్, మున్సిపల్ వైస్ చైర్మన్ రబ్బానీ, వైఎస్సార్‌సీపీ నాయకులు, బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు కురుమూర్తి, నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా పట్టణంలోని జ్యోతిరావుపూలే విగ్రహానికి మున్సిపల్ చైర్మన్ సుధాకర్‌రెడ్డి, కౌన్సిలర్లు, బీసీ సంఘం నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

పాములపాడు: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం ఎంపీడీఓ సుమిత్రమ్మ ఆధ్వర్యంలో జ్యోతిరావుపూలే జయంతిని ఘనంగా నిర్వహించారు.

జూపాడుబంగ్లా: తూడిచెర్ల గ్రామ సచివాలయంలో జ్యోతిరావుపూలే జయంతిని సర్పంచ్ బాలమద్దిలేటి ఆధ్వర్యంలో నిర్వహించారు.

పాములపాడు: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ సుమిత్రమ్మ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావుపూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. మహనీయుని చిత్రపటానికి పూల మాల వేసి నివాళ్లులర్పించారు.

పగిడ్యాల: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో జెడ్పీటీసీ పుల్యాల దివ్య, ఎంపీపీ మండ్ల మల్లేశ్వరి, ఎంపీడీఓ వెంకరటమణలు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.



జ్యోతిరావుపూలే విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ఆర్థర్, కుల సంఘాల నాయకులు



విగ్రహానికి పూలమాల వేస్తున్న నందికొట్కూరు మున్సిపల్ చైర్మన్ సుధాకర్‌రెడ్డి, కౌన్సిలర్లు



వెలుగోడులో పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న శిల్పా చక్రపాణిరెడ్డి



ఆత్మకూరులో పూలే విగ్రహానికి పూలమాల వేస్తున్న చైర్‌పర్సన్ ఆసియా మారూఫ్, కౌన్సిలర్లు

రాజ్యాంగాన్ని రక్షించుకుందాం

కొత్తపల్లి: మహాత్మా జ్యోతిరావు పూలే స్ఫూర్తితో ప్రమాదంలో పడుతున్న రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని కస్టమ్స్ అధికారి వేల్పుల ఆనంద్ కుమార్, ఆత్మకూరు ప్రముఖ వైద్యులు డాక్టర్ నాగన్న పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన కొత్తపల్లిలో, గుమ్మడాపురంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ బాల ఎల్లయ్య, ఉప సర్పంచ్ బొల్లు శ్రీనివాసులు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

భావితరాలకు స్ఫూర్తి ప్రదాత

వెలుగోడు: సమ సమాజ స్థాపనలో భావితరాలకు నిత్య స్ఫూర్తి ప్రదాతగా నిలిచిన మహాత్మా జ్యోతిరావు పూలే ను నేటితరం ఆదర్శంగా తీసుకోవాలని వైఎస్సార్‌సీపీ శ్రీశైలం నియోజకవర్గ నాయకుడు శిల్పా భువనేశ్వర్‌రెడ్డి అన్నారు. పూలే 197 వ జయంతి సందర్భంగా పట్టణంలోని వేంపెంట రస్తాలోని ఆయన విగ్రహానికి వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ మండల అధ్యక్షుడు అంబాల ప్రభాకర్‌రెడ్డి, ఎంపీపీ లాలం రమేష్, సర్పంచ్ వేల్పుల జయపాల్, జిల్లా అధికార ప్రతినిధి దేశం తిరుపంరెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఇలియాస్‌ఖాన్, కే. రామ్మోహన్ రెడ్డి , బీసీ నాయకులు బోగోలు సుదర్శనం, రంగయ్య, నాగేశ్వరరావు, అంకన్న, సొసైటీ డైరెక్టర్ రమణ, ఖాద్రీ, నందిరెడ్డిగారి రామిరెడ్డి, తెలుగు రమణ తదితరులు పాల్గొన్నారు.

పూలే సేవలు మరువలేనివి

ఆత్మకూరు: పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మంగళవారం మహాత్మా జ్యోతిరావుపూలే జయంతి వేడుకలు నిర్వహించారు. చైర్‌పర్సన్ ఆసియామారూఫ్, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు సయ్యద్‌మీర్ పాల్గొని పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం సంఘమేశ్వరం సర్కిల్ వద్ద మహాత్మాజ్యోతిబాపూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రాజగోపాల్, నాయకులు దివ్య, సుల్తాన్, విజయచౌదరి, మారబోతుల విజయ్, కలిముల్లా, కో ఆప్షన్ సభ్యుడు రషీద్ తదితరులు పాల్గొన్నారు. ఆత్మకూరు బీసీ సంక్షేమ సంఘం డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు వెంకటస్వామిగౌడ్, బాలస్వామియాదవ్ ఆధ్వర్యంలో బీసీ సంఘం నాయకులు సంగమేశ్వరం సర్కిల్‌లోనిపూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సుదర్శన వర్మభవనంలో సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రణధీర్, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి నరసింహానాయక్ ఆధ్వర్యంలో పూలే జయంతి నిర్వహించారు. పట్టణంలోని ఏకలవ్య నగర్‌లో మహాత్మాజ్యోతిబాపూలే జయంతి వేడుకలను రాష్ట్ర షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ అంజాద్‌అలీ, వైఎస్సార్‌సీపీ నాయకులు ఆంజనేయులు ఆధ్వర్యంలో జరిగాయి.

శ్రీశైలంటెంపుల్: శ్రీశైలం అతిథిగృహం వద్ద శ్రీశైలదేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు మహాత్మాజ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు మఠం విరూపాక్షయ్యస్వామి, తన్నీరు ధర్మరాజు, మేరాజోత్ హనుమంత్‌నాయక్, జగదీశ్వరరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, ఎం. విజయలక్ష్మి, సుజాతమ్మ, తదితరులు పాల్గొన్నారు.



శ్రీశైలంలో పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు